జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 16 | మార్చి | 2026 ◆ పేజీలు : 6

## ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారుల్లో సంతోషం

- ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



**ఇల్లందు, మార్చి 15, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ద్వారా లబ్ధిదారుల్లో సంతోషం వెల్లివిరుస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 20వ వార్డుకు చెందిన భట్టు రాజకుమారికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే పాల్గొని రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన

మిగతా 2 లో...




2 లో..

- ఫుట్‌పాత్ ఆక్రమణలతో ప్రజలకు నరకయాతన
- రోడ్లపై అక్రమ స్టాల్స్, షాపుల ఎదుట వాహనాల నిలుపుదలతో ట్రాఫిక్‌కు అంతరాయం
- కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

### కొత్తగూడెంలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రం...
# పరిష్కరించే వారెక్కడ...?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. ప్రధాన రహదారులపై ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేస్తున్న అక్రమ స్టాల్స్, షాపుల ఎదుట రోడ్లపైనే వాహనాలను నిలిపివేయడం వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా ఫుట్‌పాత్‌లపై స్టాల్స్ ఏర్పాటు చేయడం వల్ల పాదచారులు నడవడానికి కూడా వీలులేక రోడ్లపైనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

● కొత్తగూడెం, ప్రజాజ్యోతి




### జనగణనను
# సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 15, ప్రజా జ్యోతి:** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జనాభా గణన–2027 కార్యక్రమాన్ని జిల్లాలో ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణనలో భాగంగా మొదటి దశ అయిన గృహాల జాబితా ,గృహ వసతుల గణనపై జిల్లా స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి ఆదివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 15, 16, 17 తేదీలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో అధికారులు జనగణన డేటా సేకరణ విధానంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లాలో జనాభా గణన ప్రక్రియను సమర్థవంతంగా

మిగతా 2 లో...

## ప్రతి గ్రామానికి రహదారి ఏర్పాటు చేస్తాం...

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లులు ఇస్తా
- సీసీ, బీటీ రోడ్ల శంకుస్థాపన – కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం



6 లో ...



# నిఘా నేత్రాలు మాయం..?

- బ్లాక్ డైమండ్ స్టేడియంలో సిసి కెమెరాలు ఎక్కడ!
- అలంకారప్రాయంగా కెమెరాల ఎక్విప్మెంట్ బాక్స్
- తెగిపోయి వ్రేలాడుతున్న కేబుల్స్
- అధికారులు జర సీసీ కెమెరా సంగతి చూడరూ!

**ఇల్లందు, మార్చి 15, ప్రజాజ్యోతి:** ప్రస్తుత సమాజంలో ప్రతి చిన్న ఘటన తెలియలంటే సీసీ కెమెరాలు తప్పనిసరిగా మారాయి. వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు వాటిలో జరిగిన విషయాలు అందులో నిక్షిప్తం కానున్నాయి. ఏమైనా అవసరం వచ్చినప్పుడు వాటి రికార్డులను పరిశీలిస్తే ఆ సమయంలో జరిగిన విషయాలు బహిర్గతం అవుతాయి. ముఖ్యంగా వివిధ వ్యాపారవర్గాలు, సంస్థలు, ప్రజలు సైతం వారి నివాసాలు, కార్యాలయాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ఇదే సదుద్దేశంతో గతంలో సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ జెకె కాలనీలోని

మిగతా 6 లో...

## ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారుల్లో సంతోషం



(మొదటి పేజీ తరువాయి...)
ప్రతి ఒక్క పథకాన్ని తప్పనిసరిగా అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా మాటలతో కాలం వెళ్లదీసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాదని గుర్తు చేశారు. రాష్ట్రంలో మరో మూడు దఫాలుగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, వార్డు కౌన్సిలర్లు యండి జాఫర్, సైదుమియా, చిల్లా విజయ కుమారి, రాధ కమల్ కోరి, రేఖ స్వరూప రవిశంకర్, మెరుగు కార్తీక్, నీరుడు ఉపేంద్ర, ఉల్లింగ విజయలక్ష్మీ, నీలపు రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, నాయకులు రవి నాయక్, హబిల్, సయ్యద్, గాజుల సతీష్, హహాబ్, కోటన్న, కలీం, వర్మ, వీరు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనను సమర్థవంతంగా నిర్వహించాలి



(మొదటి పేజీ తరువాయి...)
నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. జనగణన ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహిస్తూ డేటా సేకరణ సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జనగణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శిక్షణ కార్యక్రమంలో జనగణనపై డిజిటల్ విధానంలో అవగాహన కల్పించేందుకు జనగణన విభాగం అధికారులు, ట్రైనర్లు సాఫ్ట్‌వేర్ ద్వారా వివరాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు . జనగణన ద్వారా సేకరించే గణాంకాలు గ్రామ, పట్టణ, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు పునాది వంటివని కలెక్టర్ తెలిపారు . పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల కల్పనకు, అదేవిధంగా సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అత్యంత అవసరమని తెలిపారు. ఈసారి జనాభా లెక్కలు పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా సేకరించబడతాయని . పౌరులు తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం కూడా కల్పించనున్నట్లు చెప్పారు. మొదటి దశలో ఇళ్ల జాబితా సేకరణ, రెండో దశలో జనాభా వివరాల సేకరణ జరుగుతాయని వివరించారు. ప్రతి ఎన్యూమరేటర్ తనకు కేటాయించిన లాగిన్ వివరాలతో యాప్‌ను సక్రమంగా వినియోగించడం, డేటా ఎంట్రీ చేయడం, సర్వర్‌కు లింక్ చేయడం వంటి అంశాల్లో నైపుణ్యం సాధించాలని కలెక్టర్ సూచించారు. వయస్సు, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఖచ్చితమైన సమాచారం మాత్రమే నమోదు చేయాలని అన్నారు.గృహ నిర్మాణం, నీటి వనరు, మరుగుదొడ్డి, విద్యుత్, వంట ఇంధనం, ఇంటర్నెట్ సౌకర్యం వంటి 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, జెడ్పిసిఈఓ నాగలక్ష్మి కొత్తగూడెం ఆర్డీవో మధు, ఉదయ భాస్కర్ గణాంక అధికారి,ఈడియం సైదేశ్వర రావు, మాస్టర్ ట్రైనర్లు,తాసిల్దార్లు ఎంపీడీవోలు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



- ఫుట్‌పాత్ ఆక్రమణలతో ప్రజలకు నరకయాతన
- రోడ్లపై అక్రమ స్టాల్స్, షాపుల ఎదుట వాహనాల నిలుపుదలతో ట్రాఫిక్‌కు అంతరాయం
- కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

### కొత్తగూడెంలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రం...

# పరిష్కరించే వారెక్కడ...?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. ప్రధాన రహదారులపై ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేస్తున్న అక్రమ స్టాల్స్, షాపుల ఎదుట రోడ్లపైనే వాహనాలను నిలిపివేయడం వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా ఫుట్‌పాత్‌లపై స్టాల్స్ ఏర్పాటు చేయడం వల్ల పాదచారులు నడవడానికి కూడా వీలులేక రోడ్లపైనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

● కొత్తగూడెం, ప్రజాజ్యోతి





దీనివల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులపై కార్పొరేషన్ అధికారులు స్పందించకపోవడమే కాకుండా ట్రాఫిక్ పోలీసులు కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఫుట్‌పాత్ ఆక్రమణలతో నడవడానికి ఇబ్బందులు కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని సూపర్ బజారు సెంటర్ ప్రాంతంలో ఫుట్‌పాత్ ఆక్రమణలు తీవ్ర సమస్యగా మారాయి.
హోటళ్లు, బట్టల దుకాణాల ఎదుట అక్రమంగా స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాదచారులు నడవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఫుట్‌పాత్‌లు పూర్తిగా ఆక్రమించబడటంతో ప్రజలు రోడ్డుపైనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

### ››› ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు

కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా కనిపిస్తున్నాయి. స్టాల్స్ ఏర్పాటుకై ఫుట్ పాత్ అక్రమణతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ పరిసరాలు, సూపర్ బజారు సెంటర్, రైతు బజార్, గణేష్ టెంపుల్ ప్రాంతాల్లో వాహన రద్దీ ఎక్కువగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయాల్లో రద్దీ మరింత పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి.

### ››› అధికారులు స్పందించాలని ప్రజల డిమాండ్

నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించి, ట్రాఫిక్ పోలీసులు రహదారులపై వాహనాల నిలుపుదలను నియంత్రించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## గోనెల విజయలక్ష్మీ పెద్దకర్మకు హాజరైన ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి,మార్చి 15,ప్రజాజ్యోతి:** మండలం ప్రేగల్లపాడు పంచాయతీ తెలగనూరులో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గోనెల విజయలక్ష్మి పెద్దకర్మ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మంత్రి స్తంభాని చంద్రశేఖర్ లు ఆదివారం హాజరై,వారి కుటుంబ సభ్యులతో కలిసి గోనెల విజయలక్ష్మీ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్,ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,స్థానిక సర్పంచ్ కోరం చంటి,టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**బిఆర్ఎస్ నాయకులు గోనెల విజయలక్ష్మి కి నివాళులు**

మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గోనెల విజయలక్ష్మి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, వనమా రాఘవ,కాపు సీతామహాలక్ష్మి, దిండిగాల రాజేందర్, టేకులపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడా బాలునాయక్, చీమల సత్యనారాయణ, జాలాది అప్పారావు, బానోత్ కిషన్, బర్మావత్ శివకృష్ణ, భూక్యా పాపా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదమని తెలిసినా పట్టింపు లేదా..

- రోడ్డు ప్రయాణాలలో రక్షణ ఏది
- నిబంధనలకు నీళ్లొదులుతున్న వైనం





**భద్రాచలం, మార్చి 15, ప్రజా జ్యోతి:** పవిత్ర పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన భద్రాచలం పట్టణంలో ట్రాక్టర్లపై పరిమితికి మించి ప్రయాణించడం ఆందోళన కలిగించే పరిస్థితులను సృష్టిస్తోంది. పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తున్నప్పటికీ, కొన్ని ట్రాక్టర్లపై సుమారు 50 మందికి పైగా ఒకేసారి ప్రయాణిస్తూ రోడ్లపై సంచరిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.ప్రత్యేకంగా వివాహ వేడుకలు, వ్యవసాయ పనులు లేదా ఇతర అవసరాల కోసం ఉపయోగించే ట్రాక్టర్లపై మహిళలు, పిల్లలు సహా పలువురు ఒకేసారి ప్రయాణించడం ప్రమాదాలకు దారితీసే పరిస్థితిని సృష్టిస్తోంది. రద్దీగా ఉండే రహదారులపై ఇలాంటి ప్రమాదకర ప్రయాణం కొనసాగితే ఏదైనా అనర్థం సంభవించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.రోడ్డు భద్రతా నిబంధనల ప్రకారం ట్రాక్టర్లపై పరిమితికి మించి ప్రయాణించడం నిషేధితమైనప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఈ నిబంధనలు అమలు కావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్దే ఇలాంటి వాహనాలు నిర్బంధం లేకుండా సంచరించడం గమనార్హం.ఏదైనా ప్రమాదం సంభవించిన తర్వాత స్పందించడంకంటే ముందస్తుగా చర్యలు తీసుకోవడం అవసరమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు ఈ అంశంపై దృష్టిసారించి ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న వాహనాలపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారుల్లో సంతోషం

- ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే





**ఇల్లందు, మార్చి 15, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ద్వారా లబ్ధిదారుల్లో సంతోషం వెల్లివిరుస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 20వ వార్డుకు చెందిన భట్టు రాజకుమారికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే పాల్గొని రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకాన్ని తప్పనిసరిగా అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా మాటలతో కాలం వెళ్లదీసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాదని గుర్తు చేశారు. రాష్ట్రంలో మరో మూడు దఫాలుగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, వార్డు కౌన్సిలర్లు యండి జాఫర్, సైదుమియా, చిల్లా విజయకుమారి, రాధ కమల్ కోరి, రేఖ స్వరూప రవిశంకర్, మెరుగు కార్తీక్, నీరుడు ఉపేంద్ర, ఉల్లింగ విజయలక్ష్మీ, నీలపు రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, నాయకులు రవి నాయక్, హబిల్, సయ్యద్, గాజుల సతీష్, హహాబ్, కోటన్న, కలీం, వర్మ, వీరు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి, మార్చి 15 ( ప్రజాజ్యోతి )** ప్రజానాయకుడు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను లక్ష్మీదేవి పల్లి మండలం ఎదురుగడ్డ గ్రామ పంచాయతీలో కళ్లుగడ్డ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేసే నాయకుడని పేర్కొన్నారు. ఆయన మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిశాల వినోద్, పోకల నాగేశ్వరరావు, బోసు శివ, తరాల ప్రదీప్, వెలిశాల జగదీష్, పబ్బోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్







**చర్ల, మార్చ్ 15:(ప్రజా జ్యోతి):** చర్ల సరిహద్దు ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో ఆదివారం ఈ /228 బెటాలియన్ బీజాపూర్ జిల్లాలోని మారుమూల జిడ్పల్లి-1 క్యాంప్ లో భారీ 'సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్' , 'ఉచిత వైద్య శిబిరం'ను నిర్వహించిం ది.ఈ కార్యక్రమం ఛత్తీస్ గఢ్ సెక్టార్ ఐ జి షలీన్, ఆప్స్ కొంటా రేంజ్ డి ఐ జి రాకేష్ పాండే యొక్క సమర్థవంతమైన పర్యవేక్షణ మార్గదర్శకత్వంలో జరిగింది. 228వ బెటాలియన్ కమాండెంట్ లతీఫ్ కుమార్ సాహు నాయకత్వం మార్గదర్శకత్వంలో, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ ఆనంద్ ప్రకాష్‌కులు సమక్షంలో జరిగిన ఈ శిబిరం భద్రతా దళాలకు స్థానిక జనాభాకు మధ్య ఉన్న అ చంచలమైన నమ్మకాన్ని ప్రదర్శించింది. జిడ్పల్లి-1 పరిసర ప్రాంతాల నుం డి 300 మందికి పైగా గ్రామస్తులు ఈ శిబిరంలో ఉత్సాహంగా పాల్గొన్నా రు.ఈ కార్యక్రమంలో, కమాండెంట్ శ్రీ లతీఫ్ కుమార్ సాహు గ్రామస్తులతో నేరుగా సంభాషించారు. ఈ ప్రాంతంలో నేడు అందుబాటులో ఉన్న మెరుగైన రోడ్లు, వి ద్యుత్ ఆధునిక వైద్య సేవలు అన్నీ సి ఆర్ పీ ఎఫ్ నిరంతర భద్రతా గు రుంచి వి వరించారు . శ్రీ లతీఫ్ కుమార్ సాహు నక్సలిజం యొక్క విధ్వంసక భావజాలా న్ని తీవ్రంగా విమర్శించారు గ్రామస్తులు నక్సలైట్ల బారిన పడవద్దని అన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**ఇల్లందు టౌన్, మార్చి 15, ప్రజాజ్యోతి:** మండలంలోని విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఆదివారం సర్పంచ్ చందవత్ రమేష్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు పిపిటి కిట్లను అందజేసి వారిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుద్ధ్య కార్మికుల శ్రమ ఎంతో ఉందన్నారు. అన్ని పనులు చేస్తున్న కార్మికులు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రెంటల సదా, గుగులోతు భద్రు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 15,ప్రజాజ్యోతి:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నేడు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని కావున సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఇల్లందు డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సులు



**ఇల్లందు, మార్చి 15, ప్రజాజ్యోతి:** ఇల్లందు డిపో నుండి హైదరాబాద్ కు సూపర్ లగ్జరీ బస్సులను మరింత అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఇల్లందు నుండి హైదరాబాద్, హైదరాబాదు నుండి ఇల్లందుకు వచ్చే ప్రయాణికులు ఇల్లందు డిపో సూపర్ లగ్జరీ బస్సులలో ప్రయాణించి డిపో ఆదాయం పెరిగేందుకు సహకరించాలని కోరారు. ఇల్లందు నుండి ఉదయం 6:15, 9:30 గంటలకు, మధ్యాహ్నం 2, 3, 4:30 గంటలకు, రాత్రి 10:30, 11:30 గంటలకు బయలుదేరుతాయని తెలిపారు. అదేవిధంగా హైదరాబాదు నుండి ఇల్లందుకు ఉదయం 7:30, 11 గంటలకు, మధ్యాహ్నం 1:50, 2:45 గంటలకు, రాత్రి 10 గంటలకు రెండు సర్వీసులు, 11 గంటలకు బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు టీజీఎస్ ఆర్టీసీ బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పినపాక మండల ఉపసర్పంచుల సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**పినపాక,మార్చి 15(ప్రజాజ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని గ్రామపంచాయతీల ఉపసర్పంచుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని రాళ్లవాగు వద్ద నిర్వహించిన సమావేశంలో ఎటువంటి ఎన్నికలు లేకుండా ఉపసర్పంచుల సంఘం కమిటీని ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులుగా జానంపేట ఉపసర్పంచ్ దాట్ల రాజేష్‌ను, ఉపాధ్యక్షులుగా తొగ్గూడెం ఉపసర్పంచ్ అచ్చా నవీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఉప్పాకకు చెందిన కోడం రామ్మోహన్‌ను ఎంపిక చేశారు. ట్రెజరర్లుగా భూపాలపట్నం ఉపసర్పంచ్ నిట్టా శిరీష, సీతంపేట ఉపసర్పంచ్ ఆరె స్రవంతి ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా బయ్యారం ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, బోటిగూడెం ఉపసర్పంచ్ కొమరం ధనలక్ష్మి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు దాట్ల రాజేష్ మాట్లాడుతూ మండలంలోని ఉపసర్పంచులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అలాగే మండలంలో ఆపదలో ఉన్న పేద ప్రజలకు ఉపసర్పంచుల సంఘం తరపున సహాయ సహకారాలు అందించడం సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఉపసర్పంచులు ఆకుల సందీప్, రావిల్లా నర్సమ్మ, ఎడ్ల సారమ్మ, జిమ్మిడి వెంకటేశ్వర్లు, బోడ తిరుపతి, బొంపెల్లి కిషోర్, కాల్లా చంటి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మండల నాయకులు పేరం వెంకటేశ్వర్లు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం



**బూర్గంపహాడ్,మార్చి15 (ప్రజా జ్యోతి ):**మండలంలోని మోరంపల్లి బంజర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను ఆదివారం ఘనంగా సన్మానించారు. వారి నిరంతర సేవలను గుర్తిస్తూ స్థానిక సర్పంచ్ బొర్రా సుభద్ర గ్రామ పంచాయతీ కార్మికులకు పిపిఈ కిట్లను అందజేశారు. ఉప సర్పంచ్ పొక్కుల రవి,పంచాయతీ కార్యదర్శి భవాని,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవుళ్ళ జలాభిషేకం



**ఆళ్ళపల్లి.మార్చి15.ప్రజా జ్యోతి**మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవి కళ్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన ఆదివారం నాడు భక్తులు ఊరేగింపుగా వెళ్లి, గ్రామ పొలిమేరలోని ఎల్లమ్మ ఆలయంలో కొలువుదీరిన స్వామివార్లకు జలాభిషేకం నిర్వహించారు ఈరోజు(సోమవారం) శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవిల కళ్యాణం ఘనంగా జరగనుంది.కళ్యాణం అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గౌడ కుల చరిత్రను చాటి చెప్పేలా కళాకారులచే బుర్రకథ ప్రదర్శన ఉంటుంది.ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దల ఆలయ కమిటీ సభ్యులు.శ్రీరామ్ సమ్మయ్య (కుల పెద్ద)కోరుకొప్పుల రాజన్న (ఆలయ కమిటీ చైర్మన్)సారకల్లు గౌడ్, పానుగంటి వెంకటేశ్వర్ల.రేసు ఎల్లయ్య, దీకొండ మల్లేష్, సూరిబాబు,పురుషోత్తం.తెలగాని శ్రీను, మంద సాయి, రేసు రాము, సంపత్,సతీష.సాయన్న, వెంకటేశ్వర్లు, నరసింహారావు, తిరుపతి, రాజు, నరేష్, సాయి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లు పంపిణీ



**బూర్గంపహాడ్,మార్చి15(ప్రజా జ్యోతి ):**రంజాన్ పండుగ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని బూర్గంపహాడ్,సారపాక జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని యాసీన్ మసీద్, సారపాకలోని బసప్ప క్యాంపు కాలనీలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జమాతే ఇస్లామీ హింద్ ప్రతినిధులు మాట్లాడుతూసమాజంలో ఆర్థికంగా మెరుగుపడినటువంటి వారందరూ వారు సంపాదనలో 2.5 శాతం జకాత్ రూపంలో తీసి నిరుపేదలకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ సభ్యులు జహీర్ పాషా,అబ్దుల్ సలీం,సైదుద్దీన్, ఇర్షాద్,ఇమ్రాన్,షహబాజ్, బూర్గంపాడు సారపాక గ్రామ పెద్దలు షేక్ దస్తగీర్,మహమ్మద్ అబ్దుల్ జబ్బర్, సయ్యద్ ఉమర్ హుస్సేన్, నవాబ్ జాని,వలి భాష, బషరత్,నాగూర్ వలి తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో వైభవంగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

- **గోవిందా నామస్మరణతో మార్మోగిన పాల్వంచ పట్టణం**
- **కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రులు పొంగులేటి, తుమ్మల**











**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి15, ప్రజా జ్యోతి:**

పాల్వంచ పట్టణంలోని శ్రీనివాసగిరి కాలనీలో శ్రీనివాసగిరి గుట్టపై కొలువు తీరిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొదటి సారిగా ఆలయానికి విచ్చేసిన ఇద్దరు మంత్రులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు ఇద్దరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వహించిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో మంత్రులు ఇద్దరూ భక్తులతో కలిసి కార్యక్రమాన్ని భక్తి పరవశంతో వీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు , ఆశీర్వచనాలను మంత్రులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసగిరి గుట్ట ప్రాంతాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రకృతి వనంలో ఉన్న ఈ పవిత్ర క్షేత్రాన్ని అటవీశాఖ సహకారంతో అభివృద్ధి చేసి గొప్ప ఈకో టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తి భావాన్ని, ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ శాంతులతో ఉండాలని ప్రార్థించారు. వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు దీంతో పాల్వంచ పట్టణం గోవింద నామస్మరణతో మార్మోగింది, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు గోటితో ఒలిచిన రెండు క్వింటాళ్ల 10 కేజీల తలంబ్రాల అందజేత



**భద్రాచలం, మార్చి 15, ప్రజాజ్యోతి** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూరుకు చెందిన శ్రీరామదాసు భక్త మండలి రెండు క్వింటాళ్ల పది కేజీలు గోటితో ఒలిచిన తలంబ్రాలను ఆదివారం స్వామి వారి సన్నిధికి అందజేశారు. ముందుగా శ్రీరామదాసు భక్త మండలి అధ్యక్షులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 200 మంది భక్త బృందం గోటి తలంబ్రాలను సమర్పించేందుకు ఆలయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో భక్తిశ్రద్ధలతో కోలాటాలు, రామనామ భజనలు చేస్తూ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వారి వెంట తెచ్చిన గోటి తలంబ్రాలకు ఒడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావుకు అప్పగించారు. ఈ తలంబ్రాలను శ్రీరామనవమి సమయంలో స్వామి వారికి కలిపే తలంబ్రాల్లో ఉపయోగించనున్నారు. అదేవిధంగా దేవస్థానం నిత్యన్నదాన పథకంకు 14 క్వింటాళ్ల బియ్యాన్ని సైతం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు మాట్లాడుతూ రామదాసు భక్తి మండలి వారు ఈ కార్యక్రమం గత పది సంవత్సరాల నుండి ఎంతో భక్తిశ్రద్ధలతో చేస్తున్నారని, ఆనాడు ఆ రామదాసు చూపిన బాటలో నడుస్తూ రామదాసు భక్తి మండలి వారు హిందూ సంప్రదాయాన్ని కాపాడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ అధికారులు రామదాసు భక్త మండలి కోటి కోటి తలంబ్రాలు దీక్ష సభ్యులు సుమారు 400 మంది మహిళ భక్తులు పాల్గొన్నారు.

## ఉప్పుసాక ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన డీఎంహెచ్వో



**బూర్గంపహాడ్, మార్చి 15 (ప్రజా జ్యోతి):**మండల పరిధిలోని ఉప్పుసాక ఆశ్రమ పాఠశాలను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి తుకారాం రాథోడ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలో వంటగది, భోజనశాల, కూరగాయలు, వంటసామాగ్రి నిల్వగది, వంట చేసే ప్రదేశాలను పరిశీలించి పరిశుభ్రత, ఆహారభద్రతపై పలు సూచనలు చేశారు. అనంతరం సుమన్ కె కార్యక్రమం, దానికి సంబంధించి వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు జీవితంలో తమ లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణతో ముందుకు సాగాలని ప్రేరణాత్మకంగా వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే అంశంపై సీపీఆర్ పద్ధతిపై ప్రాథమిక శిక్షణ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ఎలా స్పందించాలి, బావోద్వేగాలను ఎలా నియంత్రించుకోవాలనే విషయాలపై కూడా అవగాహన కల్పించారు. అనంతరం డీవార్మింగ్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్, డీపీఎంవో మోహన్, ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో మోకాలి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స

- వైద్య బృందాన్ని అభినందించిన ఎమ్మెల్యే కూనంనేని

**పాల్వంచ, మార్చి 15, ప్రజాజ్యోతి:** పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి తీసుకురావడానికి వైద్య సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో లక్షల రూపాయల వ్యయంతో చేసే మోకాలి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించడం ఆనందకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్యులు, వైద్య బృందాన్ని అభినందించారు. అలాగే ఆసుపత్రిని నిత్యం పర్యవేక్షిస్తూ పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ఎంఓ డాక్టర్ సోమరాజుదొరలను అభినందించారు. తన నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ అరుదైన శస్త్రచికిత్స జరగడం సంతోషకరమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం తగ్గుతున్న సమయంలో పాల్వంచలో జరిగిన ఈ మోకాలి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స సామాన్యులు, పేదలు ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం పెంపొందించేందుకు దోహదపడుతుందని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.



# మల్టిపర్పస్ వర్కర్ల కాళ్ళు కడిగి సత్కరించిన ఎమ్మెల్యే జారె





- గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కార్మికుల సేవలే కీలకం
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**ములకలపల్లి, మార్చి 15 ప్రజాజ్యోతి:** గ్రామాల అభివృద్ధి సజావుగా సాగాలంటే పంచాయతీ కార్మికుల సేవలు అత్యంత కీలకమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ఆదివారం ములకలపల్లి మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ముందుగా చాపరాలపల్లి గ్రామంలో ప్రైవేట్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఇలాంటి ఆరోగ్య శిబిరాలను ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం అదే గ్రామంలో పర్సా తిరుమలయ్య, నల్లమోతు సత్యం గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరయ్యారు. అలాగే వి.కె రామవరం (కొత్తూరు) గ్రామంలో అంగోతు రోజా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ములకలపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ సిబ్బందిని గౌరవిస్తూ ఎమ్మెల్యే వారి కాళ్లు కడిగి ఘనంగా సత్కరించడం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలుకావడానికి పంచాయతీ కార్మికులు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, బత్తుల అంజి, కారం సుధీర్, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# భద్రాద్రి రామయ్యకు స్వర్ణ పుష్పార్చన



**భద్రాచలం, మార్చి 15, ప్రజాజ్యోతి** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ఆదివారం ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ పుష్పార్చన, అభిషేకం నిర్వహించారు. ఈ సేవల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్య కల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన అర్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

# నేడు గిరిజన దర్బార్... ప్రజావాణి

**భద్రాచలం, మార్చి 15, ప్రజాజ్యోతి:** భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో నేడు గిరిజన దర్బార్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దర్బారుకు అధికారులందరూ అందుబాటులో ఉండాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ ఆదేశించారు. గిరిజనుల నుంచి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించి వాటిని సకాలంలో పరిష్కరించాలని పేర్కొన్నారు. అదేవిధంగా తహసీల్దారు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నారు. అన్ని శాఖ మండల అధికారులు హాజరవుతున్నందున ప్రజలు ఈ కార్యక్రమంకు తమ సమస్యలను సంబంధిత శాఖల అధికారులచే దరఖాస్తు స్వీకరించి పరిష్కారంకు కృషి చేయడం జరుగుతుందని తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు తెలిపారు.

# శ్రీనివాసగిరి గుట్టలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

- పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయం నుంచి సారె, చీరె సమర్పణ





**పాల్వంచ, మార్చి 15, ప్రజాజ్యోతి:** శ్రీనివాసగిరి (గుట్ట)పై ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం నిర్వహించిన శ్రీవారి కళ్యాణ మహోత్సవానికి పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయం నుంచి చీరె–సారె, పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమ, తళంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయ పూజారి బృందావనం నరసింహామూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు కాల్వ భాస్కర్‌రావు, కనగాల రాంబాబు, బేతంశెట్టి వెంకట్, బట్టు మంజుల, రామారావు, చారి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**పాదాల మండపంలో పూజలు...** శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణం సందర్భంగా శ్రీనివాసగిరి గుట్ట కింద ఉన్న పాదాల మండపం వద్ద నిర్వహించిన పూజల్లో కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుడు జమ్ముల సీతారాం రెడ్డి శాలువాతో కొత్వాలను సన్మానించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కొత్వాల పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.

## ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు



**ములకలపల్లి మార్చి15 ప్రజాజ్యోతి:** ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరావు జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు భూక్యా ధర్మ, గడ్డం సుజాత, నాయకులు శనగపాటి సీతారాములు, బండి కొమరయ్య, సూరం పుల్లారావు, గడ్డం ఉదయ్, ఐతంరాజు నాగేశ్వరావు, మెచ్చా నాగేశ్వరావు, పుష్పాల సాయి, కొండవీటి చంద్రశేఖర్, రింగు బాల కృష్ణ, పొడియం ప్రేమ్ కుమార్, వెంకటేష్, బచ్చల సురేష్, తెల్లం నర్సింహా రావు, పద్దం వీరాస్వామి, నల్లబెల్లి వెంకటేశ్వర్లు, తాళ్ల శ్రీను, సన్నీ, యేసుపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



**టేకులపల్లి,మార్చి 15,ప్రజాజ్యోతి:** రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు అందజేసే రంజాన్ తోఫాలు ఆదివారం పంపిణీ చేశారు. ప్రభుత్వం టేకులపల్లికి 62 కిట్లు పంపిణీ చేయగా టేకులపల్లి బైతుల్లా మసీదు కమిటీ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు ఇంటింటికి వెళ్లి రంజాన్ తోఫా కిట్లను అందజేశారు.సీఎం రేవంత్ రెడ్డికి ముస్లిం పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు. బేతంపూడి దర్గా వద్ద రాత్రి నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమంలో కమిటీ ఆధ్వర్యంలో 30 మంది నిరుపేదలకు బట్టలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బేతంపూడి అధ్యక్షుడు షఫీ, కార్యదర్శి జానీ, షకీల్, ఆషిమ్, ఖాజా, జమాలుద్దీన్,టేకులపల్లి బైతుల్లా మసీదు అధ్యక్షుడు హనీఫ్, ఉపాధ్యక్షుడు హాజీ, అజీమ్, నబి అమీర్ రఫీతదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడెంలో నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు

- . స్థానిక బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహణ



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 15, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండలంలోని మర్రిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యుడు నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు నామ ముత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. సమాజానికి సేవ చేసే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరబోయిన అప్పారావు, తాటి సూర్యం, వాడే రాంబాబు, కొర్రి వీరభద్రం, వీరబోయిన సత్యనారాయణ, మోహనరావు, సీతారాములు, బాలాజీ, శనగరపు వెంకటేశ్వర్లు, వజ్రాల ప్రసాద్, కాలంగి లక్ష్మణ రావు, సత్యం, చిన్న కృష్ణ, పదం విజయ్, యారనుక హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# నిఘా నేత్రాలు మాయం?






(మొదటి పేజీ తరువాయి...)

సింగరేణి స్కూల్ గ్రౌండ్ (బ్లాక్ డైమండ్ స్టేడియం) లో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా గత కొన్ని రోజుల నుండి ఆ నిఘా నేత్రాలు మాయమైనట్లు కండ్లకు కనిపిస్తుంది. ఈ సీసీ కెమెరాలు మానిటరింగ్ మొత్తం జియం ఛాంబర్ లో ఉంటుంది. ఇక్కడ జరిగే ప్రతి కార్యకలాపాన్ని అక్కడ చూడడం సాధ్యమవుతుంది. గత కొన్ని రోజుల నుంచి ఈ గ్రౌండ్ లోని సీసీ కెమెరాలు కనిపించకపోగా వాటికోసం ఏర్పాటు చేసిన ఫైబర్ కేబుల్ తెగిపోయి వ్రేలాడుతూ అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. అదేవిధంగా కెమెరాల ఎక్విప్మెంట్ కోసం ఏర్పాటు చేసిన బాక్సు సైతం నిరుపయోగంగా లైటింగ్ కోసం ఏర్పాటు చేసిన టవర్ లో ఉంది. దింతో ఈ క్రీడ మైదానంలో సీసీ కెమెరాలు లేవని తెలిసిన ఆకతాయిలు, మందుబాబులు చీకటి పడితే మద్యం సేవిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా గతంలో గ్రౌండ్ బయట బ్లాక్ డైమండ్స్ స్టేడియం పేరుతో బోర్డును ఏర్పాటు చేసి అది అందరికీ కనిపించేలా లైటింగ్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ లైటింగ్ కు సంబంధించిన లైట్ ను కూడా తొలగించినట్లు కనిపిస్తుంది. గ్రౌండ్ లో సీసీ కెమెరాలు లేక రోజులు గడుస్తున్నప్పటికీ వాటిని పునరుద్ధరించాల్సిన ఆ విభాగ అధికారులతో స్థానిక అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. గ్రౌండ్ లో



సీసీ కెమెరాలకు ఉపయోగించే ఫైబర్ కేబుల్ తెగిపోయి అక్కడక్కడ పడి ఉండడం గమనార్హం. ఇప్పటికైనా సింగరేణి సంస్థ ఉన్నతాధికారులతో పాటు స్థానిక అధికారులు జర దృష్టి సారించి సింగరేణి స్కూల్ క్రీడా మైదానం (బ్లాక్ డైమండ్ స్టేడియం) లో మరల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ బయట ఏర్పాటు చేసిన బోర్డు కనిపించేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ లో చీకటి పడిన తర్వాత జరిగే అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టాలని కార్మికులు, వాకర్స్ కోరుతున్నారు.



## ప్రతి గ్రామానికి రహదారి ఏర్పాటు చేస్తాం...

**పినపాక,మార్చి 15(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన పినపాక మండలంలో పర్యటనలో భాగంగా గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించారు. ఉదయం 9 గంటలకు పలు సీసీ, బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి కీలకమైన రహదారుల పనులను ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జానంపేట నుంచి భూపతిరావుపేట వరకు రహదారి, జానంపేట నుంచి అమరారం వరకు రోడ్, వెంకటేశ్వరపురం నుంచి మల్లారం వరకు రహదారి, మల్లారం నుంచి చినరాజుపేట వరకు రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రజలకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.



ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, గ్రామస్తులకు ఈ రహదారులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం జానంపేట ప్రభుత్వ హైస్కూల్ లో రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్హులైన పలువురు యువతులకు కల్యాణ లక్ష్మి ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు. ఈ పథకం ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు పెళ్లి ఖర్చులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని లబ్ధిదారులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. రోడ్లు, మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, జానంపేట సర్పంచ్ పూనం ఉమామహేశ్వరి, ఉప సర్పంచ్ రాజేష్, జానంపేట సెక్రటరీ కాజా హుస్సేన్, వివిధ గ్రామ పంచాయతీల సెక్రటరీలు, సర్పంచులు, జానంపేట కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, హరీష్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, లబ్ధిదారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.